## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..!





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 07:**

పిల్లల అభ్యసన సామర్థ్యం పేరెంట్స్ గ్రహించాలని ఎంఈఓ శివశంకర్ అన్నారు. సోమవారం అవనిగడ్డలోని నారాయణ ఈ – టెక్నో స్కూలులో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంఈఓ-1 శివశంకరరావు మాట్లాడుతూ పిల్లల ప్రతిభ, ఆసక్తి, అభ్యసన సామర్థ్యములకు అనుగుణంగా ప్రోత్సహిస్తే సత్ఫలితాలు లభిస్తాయన్నారు. ఎంఈఓ-2 పిచ్చయ్య, స్కూల్ ఏజీఎం ఎస్.శ్రీనివాసరావు, జోనల్ కో-ఆర్డినేటర్లు హెప్సీబా, బి.మేరీ శ్రావణి, స్కూల్ ప్రిన్సిపాల్ చందన బాబూరావు ప్రశాంగించారు. ఏఓ ఆర్.వీ.వీ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి. యూకేజీ నుండి ఒకటో తరగతికి, 5% క్లాస్ నుండి 6వ తరగతికి వెళ్లే విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందచేశారు. వైస్ ప్రిన్సిపాల్స్ మౌనిక, రత్న కుమారి లతో పాటు స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దత్తత తీసుకున్న చిన్నారి ఆదిత్య పోషణ, సంరక్షణకు బాధ్యత వహించాలి

### – జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ..!



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 07:**

సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో హైదరాబాద్కు చెందిన పి అజయ్ కుమార్, శ్వేతా నిగమ్ ల కు మచిలీపట్నం నగరంలోని శిశు గృహలో ఉన్నటువంటి సంవత్సరం వయసు గల ఆదిత్య అనే బాలుడిని అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్నారి బాలుడిని దత్తత తీసుకున్నందుకు దంపతులిద్దరిని అభినందించారు. ఇకపై ఆ బాలుడి సంరక్షణ బాధ్యత పూర్తిగా వారిపై ఉందన్నారు. 2021 లో దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న ఆ దంపతులకు కేంద్ర ప్రభుత్వ దత్తత అధికృత సంస్థ- కారా అనుమతి లభించడంతో నేడు జిల్లా కలెక్టర్ నుండి ఆ చిన్నారిని దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎంఎన్ వాణి, నోడల్ అధికారి భానుమతి, పరిపాలన అధికారి అర్చిస్మ, ఎన్ఐసిపిఓ ప్రశాంతి, కేసు వర్కర్ ప్రేమ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి..!

### పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 07**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రభుత్వాన్ని సాయాన్ని సద్వినియోగం పరుచుకోవాలని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు పెడన మండలం జింజర్ గ్రామానికి చెందిన పడమటి మాణిక్యాలరావు కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూము 37,29 2 మంజూరు కాగా ఆ చెక్కును ఎమ్మెల్యే కాగిత కృష్ణా ప్రసాద్ చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమ మేధ్యేయంగా ముందుకు సాగుతుందని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన ప్రజలకు అందేలా చర్య తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దాదాపు పూర్తి చేయడం జరిగిందని మిగిలిన హామీలను కూడా నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు పేద ప్రజలలో చిరునవ్వు చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు ఎల్లవేళలా కృష్ణా జిల్లా పోలీస్ శాఖ

# అండగా ఉంటుంది..!

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం".

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, కృష్ణా జిల్లా , ఏప్రిల్, 07:**

ప్రజలకు మరింత చేరువగా సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, చట్టపరిధిలో విచారణ జరిపి వాటికి అనుగుణంగా త్వరితగతిన పరిష్కారం అందించడం జరుగుతుందని హామీ. బాధితులకు ఎల్లవేళలా కృష్ణా జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే సదుద్దేశంతో తలపెట్టిన "మీకోసం" కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణ నందు గల స్పందన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ వి.వి నాయుడు నిర్వహించి, ఫిర్యాదుదారులు వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.సోమవారం మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి వచ్చే ఫిర్యాదుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగింది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు పోలీస్ సిబ్బంది తమ చేయి అందించి నడిపించుకొని తీసుకు వచ్చారు. ఈరోజు మీకోసం కార్యక్రమానికి మొత్తం 39 ఫిర్యాదులు వచ్చాయి.పోలీస్ కార్యాలయానికి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదు దారుల నుండి ఏ.ఎస్.పి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్య యొక్క పూర్వాపరాలను తెలుసుకున్నారు .సంబంధిత పోలీస్ అధికారులను సత్వరంగా పరిష్కరించ వలసిందిగా తగు ఆదేశాలను జారీ చేశారు. వాటి యొక్క తీవ్రత ఆధారంగా వెంటనే విచారణ జరిపించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టమని అడిషనల్ ఎస్పీ తెలియజేశారు.









## రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే లాప్టాప్ లను సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ..!





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 07:**

సోమవారం మధ్యాహ్నం మచిలీపట్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 5 మంది దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా లాప్టాప్ లు పంపిణీ చేశారు. లాప్టాప్ లు పొందిన వారిలో కనుపర్తిపూడి రోహిత్, కాగిత విష్ణు సాయి, సింధు నాగబాబు, నోతక్కి కృష్ణకుమారి, జరుగు సుమతి ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత లాప్టాప్లను అందరూ సద్వినియోగం చేసుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీ వర్గాల సమస్యలపై వినతి పత్రం అందజేసిన మైనారిటీ నేతలు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 7 :**

చిలకలూరిపేట: నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న పలు ముస్లిం మైనారిటీ వర్గాలకు చెందిన సమస్యలపై,సోమవారం పేట పట్టణంలో ప్రత్తిపాటి గార్డెన్స్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో , పట్టణానికి చెందిన పలువురు మైనారిటీ నేతలు, పార్లమెంటు సభ్యులు లావు కృష్ణ దేవరాయలు మరియూ శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు,జిల్లా కలెక్టరు %ఆ%.అరుణ్ బాబు లకు తమ వినతి పత్రాన్ని అందించటం జరిగింది. ఈ సందర్భంగా నేతలు పలు సమస్యలను ప్రస్తావించడం జరిగింది.2017 వ సంవత్సరం లో ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో 18 కోట్ల రూపాయల వ్యయంతో మైనారిటీ బాలికల వసతి గృహం మంజూరు చేయించడం జరిగింది. అయితే 2019 తరువాత వచ్చిన %గిరీజీబీచీ% ప్రభుత్వం సదరు వసతి గృహం నిర్మాణం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడం జరగలేదు. కావున తక్షణమే సదరు మైనార్టీ బాలికల వసతి గృహం నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే రాష్ట్రంలోనే జీపుల తయారీలో పేరెన్నికగన్న చిలకలూరిపేట పట్టణంలో వేలాది కుటుంబాలు ఈ రంగంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వీరందరి కోసం పేట మండలం పోతవరం గ్రామంలో ఆటోనగర్ నిర్మించి, కార్మికులకు షాపులు అందించాలన్న లక్ష్యం కలగానే మిగిలిపోతున్నదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలోనైనా ఆగిపోయిన ఆటోనగర్ నిర్మాణాన్ని పునరుద్ధరించి,తక్షణమే మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి,ఈ రంగంలో పని చేసే కార్మికులకు షాపులను కేటాయించి ఆటో నగర్ కలను నెరవేర్చాలని కోరడం జరిగింది. అలాగే పేట మండలంలో పసుమర్రు గ్రామంలో ముస్లిం మైనారిటీ ప్రజల కోసం తలపెట్టిన కమ్యూనిటీ హాలు నిర్మాణం 2017 లో 25 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించగా,2019 ప్రభుత్వం మారిన అనంతరం సదరు సామాజిక భవన నిర్మాణంపనులుఆగిపోయాయని,తక్షణమే సదరు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. అలాగే పట్టణంలో మద్దినగర్, సుభాని నగర్ ప్రాంతాలలో ఉన్న కమ్యూనిటీ భవనాలు కొద్దిపాటి మరమ్మత్తులకు గురి అయ్యాయని, వాటిని పూర్తి చేస్తే, సదరు ప్రాంతాలలో నివసించే పేద ముస్లిం కుటుంబాలు చిన్న, చిన్న ఫంక్షన్లకు ఇబ్బంది లేకుండా ఉంటుందని కోరడం జరిగింది. అలాగే పట్టణంలో ఉన్న మద్దినగర్, సుభాని నగర్,పురుషోత్తమపట్నం ప్రాంతాలలో ఉన్న ఖబర్ స్థాన్ లు మౌలిక సదుపాయాల లేమితో ఖననం చేయు సందర్భాలలో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అంతర్గత రహదారులు, లైటింగ్ ఏర్పాటు, ప్రహరీ గోడల నిర్మాణం వంటి పనులను చేపట్టాలని, పట్టణంలో %శ్రీష్ట్రఊ% సెంటరు కు పడమర వైపున ఉన్న ప్రాంతాలైన %శ్రీఊష్ట్ర% కాలనీ, మదర్ థెరిస్సా కాలనీ, %ఖఐష్ట్ర% కాలనీ, టిడ్కో నివాస సముదాయ ప్రాంతాలలో సుమారు 5000 మంది ముస్లిం మైనారిటీ కుటుంబాలు నివసిస్తున్నాయని, వారికి ఆ ప్రాంతంలో ఎటువంటి ఖబర్ స్థాన్ లు లేని కారణంగా, ఆ ప్రాంత వాసులు తరచూ ఆయా కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే, ఖననం చేసే విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున వారికి ఖబర్ స్థాన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరడం జరిగింది. మైనారిటీ వర్గాలకు చెందిన పలు సమస్యలను పార్లమెంటు సభ్యులు లావు కృష్ణ దేవరాయలు మరియూ శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మరియు జిల్లా కలెక్టరు పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి ముల్లా కరిముల్లా, షేక్ అజహరుద్దీన్,%ది.లీ%. రోడ్ మస్తాన్ వలి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పగలయిన, రాత్రి అయిన డ్రోన్ కెమెరాలతో ఆకతాయిలాట కట్టిస్తాం..

### కృష్ణా జిల్లా పోలీస్ యంత్రాంగం..!



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 07:**

పగలైతే పోలీసులు చూస్తారు, కేసులు రాస్తారు, రాత్రి అయితే ఎవరూ రారులే, అనుకునేవారి ఆటలు చెల్లవని, పగలే కాదు అర్ధరాత్రి అయినా సరే డ్రోన్ కెమెరాల డేగ కళ్ళతో నిశితంగా చూస్తామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధరరావు ఐపిఎస్, హెచ్చరించారు.అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయిల వేధింపులు, బహిరంగ ప్రదేశాలలో మద్యం, గంజాయి సేవించడం వంటి కార్యక్రమాలకు పాల్పడితే కటకటాలే శరణ్యమని హెచ్చరిస్తున్నారు జిల్లా పోలీస్ యంత్రాంగం. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి సబ్ డివిజన్ పరిధిలో డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్ట పరిచే, శాంతి భద్రతలకు విఘాతం వాటిల్లకుండా చూడడం, ఆకతాయిల వేధింపులను కట్టడి చేయడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడం వంటి చర్యలు చేపడుతూ ప్రశాంత వాతావరణం లో ప్రజలు జీవించేలా చూస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు మచిలీపట్నం సబ్ డివిజన్ పరిధిలో గూడూరు గ్రామ శివారులోని పంట పొలాలలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇద్దరిని గుర్తించి, వారిని అదుపులోనికి తీసుకొని, వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.

## వేసవికాలంలో మజ్జిగ పంపిణీ అభినందనీయం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 7**

బాపట్ల:వేసవికాలంలో జిల్లా నలుమూలల నుంచి బాపట్లకు చేరుకునే ప్రజలకు కలెక్టరేట్ ప్రాంగణ ఆవరణలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి అన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన మజ్జిగ సరఫరా కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహితులందరూ కలిసికట్టుగా ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మజ్జిగ సరఫరా చేయడం మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారు. ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ వేసవి అధికంగా ఉండడం వలన తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో వేసవికాలం అంతవరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్టాండ్,కొత్త బస్టాండ్ జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో మజ్జిగ సరఫరా చేసి ప్రజల దాహర్తిని తీరుస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి,కోశాధికారి జోగి సువర్ణ రాజు,మద్దిబోయిన గోపి,విన్నకోట శ్రీనివాసరావు, బండ్రెడ్డి అంకమ్మరావు,బొగ్గవరుపు శివ,పవన్,నరాలశెట్టి నాగరాజు, భీమా కోటేశ్వరరావు ,రాము,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

